## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధి గ్రామాలకు మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాల్లో అంతరాయ కలుగుతుందని ఏఈ శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

### అదనపు ఎస్పీని కలిసిన మహేందర్



భూపాలపల్లి రూరల్: ఇటీవల అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బోనాల కిషన్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల మహేందర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు.

### బంగారం, నగదు అపహరణ

టేకుమట్ల: ఇంట్లో ఎవరూ లేని సమయంలో బంగారం, నగదు అపహరించిన సంఘటన మడలంలోని వెల్లంపల్లిలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వెల్లంపల్లి గ్రామానికి చెందిన బుచ్చిరాజిరెడ్డి పరకాలకు వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్లాడు. అతడి భార్య వ్యవసాయ పనులకు వెళ్లగా మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాన్ని పగులగొట్టి ఇంట్లోకి చొరబడి రూ.50వేల నగదుతో పాటు, రెండున్నర తులాల బంగారాన్ని అపహరించినట్లు తెలిపారు. కాగా, గురువారం బాధితుడు బుచ్చిరాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు.

### కోటి లలిత సహస్ర పారాయణం



టేకుమట్ల: మండల కేంద్రంలోని కన్యాకాపరమేశ్వరీ ఆలయంలో గురువారం కోటి లలిత సహస్ర పారాయణాన్ని భక్తులు కొనసాగించారు. భక్తులు జ్యోతి, లావణ్య, ఉష, శ్రీదేవి, రజిత, కళ, కవిత, రావికంటి జ్యోతి, కళ్యాణి, సంధ్య, నాగమణి, సంధ్య, విజయలక్ష్మి, కమల, సుకన్య, శాంత, వైష్ణవి పాల్గొన్నారు.

కాటారంలో..



కాటారం: బెంగుళూరుకు చెందిన ఇంతి మీ వాసవి సిస్టర్స్ నాద నీరాజనం సేవా ఉచిత సంగీత శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం మహిళలు కోటి లలితా సహస్త్ర నామ పారాయణం నిర్వహించారు. మహిళలు సామూహికంగా ఏక కంఠంతో సహస్త్ర పారాయణం చేశారు. ఈ కోటి లలితా సహస్త్ర పారాయణంను బెంగుళూరులోని శ్రీ మహా ప్రత్యంగిరా దేవికి సమర్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చు ప్రేమలత, పవిత్రం నిర్మల, మద్ది శ్రీదేవి, మద్ది నీరజ, బీరెల్లి పావని, చంద శోభ, భువనేశ్వరీ, ఒల్లాల మాధవి, వరలక్ష్మి, సంతోషి, మౌనిక, నిఖిత పాల్గొన్నారు.

### ఆర్థికసాయం

భూపాలపల్లి: మహాముత్తారం ఎంపీడీఓ కార్యాలయంలో తాత్కాలిక పద్ధతిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసి మృతిచెందిన పుట్టల రమేష్ కుటుంబసభ్యులకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధి హామీ ఉద్యోగులు గురువారం ఆర్థికసాయం అందించారు. రమేష్ కూతురు రాగిణి పేరుపై రూ.1.50 లక్షలు ఫిక్స్‌డ్ చేసి కలెక్టర్ రాహుల్ శర్మకు కలెక్టరేట్‌లో డిపాజిట్ బాండ్ అందజేశారు. మృతుడి భార్య పుట్టల రజితకు రూ.16,301 నగదు అందించారు. తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని రజిత కలెక్టర్‌ను వేడుకోగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం ఎంపీడీఓ ఎం.శ్రీనివాస్, ఉపాధి హామీ పథకం ఏపీఓ ఎం.కుమారస్వామి, ఉద్యోగులు నాగేందర్, మంగీలాల్, ప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, షఫియోద్దీన్, రాజేందర్, శ్రీనివాస్, రాజకుమార్ పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండలంలోని నూగూరు గ్రామానికి చెందిన ఇండ్ల రాజ్ కుమార్ సత్యవతి దంపతులు సుశాంత్ గత పది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ.. భద్రాచంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. కాగా, జ్వరం తీవ్రత పెరగడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. దీంతో వారు నిరుపేద కుటుంబం కావడంతో సుశాంత్ వైద్య సేవల కోసం దాతలు ఇందిరా దేవి, విజయ్ సహకారంతో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సాయి ప్రకాశ్ రూ.30 వేలు అందజేశారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కాటారం: పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ వీణ



భూపాలపల్లి రూరల్: హ్యాండ్ వాష్ కార్యక్రమంలో మహిళలు

కాటారం: గర్భిణులు, బాలింతలు స్థానికంగా లభించే పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీణ తెలిపారు. మండలంలోని విలాసాగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార పదార్థాలు, రక్తహీనత నివారణ తదితర అంశాలపై గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ.. ఆకుకూరలు, పప్పుదినుసులు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్మిళ్లపల్లి సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాన్ని సూపర్‌వైజర్ సరోజన నిర్వహించారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిరు ధాన్యాల వల్ల మెరుగైన ఆహారం సొంతమన్నారు. గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కావున అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పోషిని లావణ్య, విజయమ్మ, స్వరూప,అనూష, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, స్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఏఎస్‌ఎం మంజుల, ఆశ కార్యకర్త స్వప్న, ఆయాలు సుశ్మిత, రంజిత, సరిత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల: గర్మిళ్లపల్లిలో..

భూపాలపల్లి రూరల్: అంగన్‌వాడీ సెంటర్‌లలోని పౌష్టికాహార పదార్థాలు బయట ఎక్కడ ఉండవని ఆజాంనగర్ సెక్టార్ సూపర్‌వైజర్ రాజేశ్వరి అన్నారు. భూపాలపల్లి మండలంలోని నాగారం అంగన్‌వాడీ టీచర్ రజిత ఆధ్వర్యంలో గురువారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆజాంనగర్ సెక్టార్ సూపర్‌వైజర్ రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. పిల్లలకు హ్యాండ్ వాష్ కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ రమ, అంగన్‌వాడీ టీచర్లు స్వర్ణలత, రజిత, సరిత, రజిత, ఆయా శిరీష పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం రవి

మొగుళ్లపల్లి: మహిళలందరూ ఆర్థికాభివృద్ధి సాధించాలని డీపీఎం రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వెలుగు మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళ శక్తి కార్యక్రమాలైన పాడి గేదెలు, ఆవులు, పెరటి కోళ్ల పెంపకం లబ్ధిదారులకు సమాఖ్య అధ్యక్షురాలు బండారి మంజుల అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీపీఎం రవి హాజరై మాట్లాడారు. పీఎంజీపీ పథకం ద్వారా 35 శాతం సబ్సిడీతో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ.. పాడి గేదెల రకాలు, ఫీడింగ్ ఎలా చేయాలి, ఎన్ని లీటర్ల పాలు తీయవచ్చు, జీవాలకు ఏఏ వ్యాధులు వస్తాయి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహబూబ్ హుస్సేన్, డీపీఎం నారాయణ, ఏపీఎం రవివర్మ, ఏపీఓ హలీమ్ పాల్గొన్నారు.

### బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు



తనిఖీ చేస్తున్న ఏడీఏ శ్రీపాల్

కాటారం: యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై చర్యలు తప్పవని వ్యవసాయశాఖ మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్ హెచ్చరించారు. మండలంలోని దామెరకుంట కేడీసీఎంఎస్, గంగారం డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రాలను గురువారం ఏడీఏ తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎరువుల స్టాక్, విక్రయాల రిజిస్టర్, ధ్రువీకరణపత్రాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఎరువులను రైతులకు విక్రయించాలని సూచించారు. ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఏడీఏ హెచ్చరించారు. ఏడీఏ వెంట ఏఓ పూర్ణిమ, ఏఈఓ రాజన్న ఉన్నారు.

# కబ్జాచేస్తే సహించేది లేదు



భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ హేమ

చిట్యాల: మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేది లేదని తహసీల్దార్ హేమ అన్నారు. మండలంలోని తిర్మలాపూర్ గ్రామ రెవెన్యూ శివారులోని 206 సర్వే నంబర్‌లో గల గుట్ట సమీపంలో ఉన్న భూమిని గురువారం తహసీల్దార్ సందర్శించారు. గుట్ట సమీపంలోని భూమి కబ్జాకు గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అట్టి భూమిలో అక్రమంగా కొందరు సాగు చేసుకుంటున్నారని అందులో ఆయిల్‌ఫామ్ మొక్కలను పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఆమె వెంట ఆర్‌ఐ రాజు, సర్వేయర్ రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### బెస్ట్ టీచర్ అవార్డు అందజేత



అవార్డు అందుకుంటున్న కొయ్యల సాయి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం సూరారంలోని ఎస్ఎస్‌వీఎం ఇంగ్లిష్ మీడియం స్కూల్ టీచర్ కొయ్యల సాయి బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. గురువారం కాటారం కేంబ్రిడ్జి స్కూల్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో కాటారం ఎస్సై అభినవ్ ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ అవార్డు అందజేశారు. ట్రస్మా కాటారం ఏరియా కమిటీ ప్రెసిడెంట్ కొట్టే శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్ రావు, జిల్లా ప్రధాకార్యదర్శి సంపత్ రావు, సుభాష్ చంద్రబోస్, చీర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఐదు మండలాల పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# 'వైద్యుల నిర్లక్ష్యంతోనే పాప మృతి'

● ఆస్పత్రి ఎదుట బాధితుల ఆందోళన



ధర్నా చేస్తున్న బాధితుల బంధువులు

హన్మకొండ చౌరస్తా: వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ పాప మృతి చెందిందంటూ బాధిత కుటుంబీకులు, బంధువులు హనుమకొండ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న డాల్ఫిన్ ఆస్పత్రి ఎదుట గురువారం ఆందోళన చేశారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొగుళ్లపెల్లి మండలం ఇస్సిపేటకు చెందిన జన్నె రాజు దంపతుల కుమార్తె సాయిశ్రీ (6) జ్వరంతో బాధపడుతుండగా ఈనెల 9న డాల్ఫిన్ ఆస్పత్రిలో చేర్పించారు. మూడు రోజులుగా సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తమ పాప సాయిశ్రీ మృతిచెందిందని బాధితులు వాపోయారు. పాప మృతదేహంతో ఆస్పత్రి ఎదుట ధర్నాకు దిగారు. బాధితులకు పలు విద్యార్థి సంఘాల నాయకులు అండగా నిలిచారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈక్రమంలో పోలీసులకు విద్యార్థి సంఘాల మధ్య వాగ్వాదం జరిగింది. హనుమకొండ సీఐ తమపై దురుసుగా వ్యవహరించారని ఏబీవీపీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ వాపోయారు.

# ఆటోలకు నంబరింగ్ తప్పనిసరి



ఆటోలకు నంబరింగ్ వేయిస్తున్న పోలీసులు

రేగొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో తిరిగే ఆటోలకు సీరియల్ నంబర్లు తప్పనిసరిగా వేసుకోవాలని ఎస్సై సందీప్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆటోలకు సీరియల్ నంబర్లు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రయాణ సమయంలో ఏదైనా సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు కేసును ఛేదించడం సులభతరమని అన్నారు. ప్రయాణికులకు సైతం మండల ఆటోలను గుర్తించడం సులభం కావున నంబరింగ్ తప్పనిసరి అన్నారు. ఇతర మండలాల ఆటోలు వచ్చినప్పుడు వాటిని గుర్తించి, అవి ఏ మండలానికి చెందినవో తెలుసుకునే వీలుంటుందని అన్నారు. నంబరింగ్ లేని ఆటోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ లింగమూర్తి, కానిస్టేబుల్ శ్రీనివాస్, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# కాచి చల్లార్చిన నీటినే తాగాలి

వెంకటాపురం(కె): కాచి చల్లార్చిన నీటినే తాగాలని వైద్యాధికారి స్నేహ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొండాపురం, నాయకులగూడెం, బోదాపురం, పాత్రాపురం, శివాపురం గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం పలువురి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రజలు దోమల బారిన పడకుండా దోమ తెరలను తప్పనిసరిగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆశీష్, వినయ్, సోహేల్, పవన్, వైద్య సిబ్బంది జ్యోతి, మనోహర్, యాకలక్ష్మి, రాజేష్, రాఘవులు, భూపతి, మోహన్, రాంబాబుతో పాటు తదితరులు ఉన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని రాజన్నపేట, వెంకట్రావుపల్లి, సర్వాయి గ్రామాల్లో స్థానిక వైద్యుడు అభినవ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించినట్లు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ తెలిపారు. అందులో ఐదుగురు జ్వర పీడితును గుర్తించి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు సబిత, ఊర్మిలలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో 'స్వచ్ఛదనం-పచ్చదనం'



స్వచ్ఛదనం-పచ్చదనంలో విద్యార్థులు

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎలుగూరి హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం హరికృష్ణ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవనం గడపాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. విద్యార్థులు ప్రతి పుట్టిన రోజుకు ఒక మొక్కను నాటి పచ్చదనాన్ని పెంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆనంద్, కళాశాల లెక్చరర్స్ మొగిలి, ప్రవీణ్, నరేందర్, రాజు, రవీందర్, నరేష్, రాజేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



మాట్లాడుతున్న బందు సాయిలు

కాటారం(మహాముత్తారం): నాడు భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి యువత, ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని సీసీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. మహాముత్తారం మండలం పోలంపల్లిలో గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతాంగ సాయుధ పోరాట యోధుల యాది సభ నిర్వహించారు. నాడు దొరలు, భూ స్వాములకు వ్యతిరేకంగా సాగించిన పోరాటాన్ని నేడు బీజేపీ చరిత్రను వక్రీకరించి ముస్లిం, హిందువులకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తుందని ఆరోపించారు. బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. తెలంగాణ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన మహోత్తరమైన పోరులో ఎంతోమంది అమరులయ్యారని పేర్కొన్నారు. వెట్టి చాకిరి విముక్తి కోసం, దున్నేవాడికే భూమి కావాలని పోరు చేసిన అమరులను గుర్తు చేసుకొని వారి బాటలో ప్రయణించడం మన అందరి కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్, మండల అధ్యక్షుడు పోలం చిన్నరాజేందర్, కమిటీ సభ్యులు బాపు, మల్లయ్య, శ్రీను, పద్మ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనే లక్ష్యం



మాట్లాడుతున్న రేగూరి సుభాకర్‌రెడ్డి

మొగుళ్లపల్లి: ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధనే లక్ష్యంగా పీఆర్‌టీయూ టీఎస్ పనిచేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో నిర్వహించిన పీఆర్‌టీయూ మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఏకీకృత రూల్స్ సాధించి ఖాళీగా ఉన్న ఎంఈఓ, డైట్ లెక్చరర్, డిప్యూటీ ఈఓ పోస్టులను పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులతో నింపేందుకు సంఘం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎన్నికల అధికారి బండి శ్రీను ఆధ్వర్యంలో నూతన మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పోలు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా గద్దం అనిల్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా నోముల రవీందర్, మహిళ ఉపాధ్యక్షురాలుగా శాంత, కార్యదర్శిగా గోనెల చంద్రయ్య, మహిళ కార్యదర్శిగా రాధికను ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పింగిలి విజయపాల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్‌కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం




రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం నాయకులు

భూపాలపల్లి రూరల్: దేశ ప్రజలను అవమానించేలా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన దిష్టిబొమ్మను జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నిశిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమెరికా పర్యటనలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను, ప్రజాస్వామ్యంపై, దేశంపై అక్కస్సుతో విషం చిమ్ముతున్నారన్నారు. రిజర్వేషన్ల రద్దుకు తెరలేపోతున్నారని, భారత వ్యతిరేక శక్తులు, వ్యక్తులతో రాహుల్‌గాంధీ సమావేశమవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బట్టు రవి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలసాని తిరుపతిరావు, బీజేపీ జిల్లా సభ్యత్వ సహ ప్రముక్ దొంగల రాజేందర్, కంబాల రాజయ్య, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలిఫ్, రామకృష్ణ, రఘునాథరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి, భాస్కర్ రావు, రవీందర్ పాల్గొన్నారు.

# గణపతి మండపాల వద్ద అన్నదానం



కాటారం: అన్నదానం చేస్తున్న భక్తులు



చింతలపల్లిలో..



చిట్యాలలో..

కాటారం: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద పూజలు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని గారెపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఏకాం కార్యక్రమం చేపట్టారు. 24 గంటల పాటు నిరంతరాయంగా భక్తి సంకీర్తనలు పాడుతూ భజనలు చేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన చల్ల జక్కిరెడ్డి, పీచర రామకృష్ణారావు, సంతోషం శ్రీనివాస్‌రెడ్డి, రత్న సమ్మిరెడ్డి, అయిత తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహాదాత చీమల శ్రీనివాస్, ఆలయ కమిటి సభ్యులు కొట్టె శంకరయ్య, చీమల రాజు, తోట వెంకటస్వామి, భక్తులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామంలో గల ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద, చిట్యాల బసాండ్ వద్ద, వెంకట్రావుపల్లి గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా భక్తులు స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు నాగరాజు, అనిల్, రాజేందర్ శ్రావణ్, అంజీత్, సురేష్, మొండయ్య, వేణు, శ్రీనివాస్, పాంద్రాల వీరస్వామి, సందీప్ పాల్గొన్నారు.

### పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు

టేకుమట్ల: మండలంలోని వెంకట్రావుపల్లికి చెందిన ఆర్‌ఎంపీ ఆనంద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను గురువారం ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నాయకులు పరామర్శించి ఆయ న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్, నాయకులు భాస్కర్, రంజిత్, సంతోష్, రవీందర్, మల్లేష్, రవీందర్‌రావు, మబ్బూల్, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.